భూ భారతితో భూ సమస్యల పరిష్కారం : మెదక్ జిల్లా కలెక్టర్

పట్టాదార్ పాస్ పుస్తకం అందిస్తున్న కలెక్టర్

చిన్నశంకరంపేట, ఆగస్టు4,ప్రభాతవార్త: భూ భారతితో భూసమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల పరిధి చందంపేటకు చెందిన తాటికోండ లక్ష్మీకి చెందిన ఎకరం 25 గుంట భూమి సమస్యలో ఉంది. సోమవారం మెదక్‌లోని కలెక్టరేట్‌లో తన భూ సమస్యపై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోగా ధరణి వల్ల ఏర్పడిన సమస్యను అధికారులు పరిష్కరించారు. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ రాజ్ లక్ష్మీకి పట్టాదార్ పాస్ పుస్తకాన్ని అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీ కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నకిలీ ఎరువులను అరికట్టాలి : శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : నకిలీ ఎరువు బస్తాల దందా జిల్లాలో కొనసాగుతుందని దీనిని అధికారులు అరికట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి సూచించారు. సోమవారం రైతు సంఘం కార్యాలయంలో సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంటలకు పనిచేయని ఎరువు బస్తాల అమ్మకాలు జరుగుతున్న వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేరున్న కంపెనీల ఎరువుల బస్తాలను దుకాణాలలో కృత్రిమ కొరత సృష్టించి అధిక లాభాల కోసం పనిచేయని నాసిరకం ఎరువులు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. నాసిరకం ఎరువుల దందా చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో కొన్ని యేండ్ల నుంచి నడుస్తుందని వ్యవసాయ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.అన్ని ఫర్టిలైజర్ షాపులలో ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ధరల పట్టికను దుకాణాల ఎదుట ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బద్దిపడగ కృష్ణారెడ్డి, పుల్లంపల్లి సాయిలు,తాడూరి మల్లేశం, నూకల శ్రీనివాస్, తాడూరి సురేష్ పాల్గొన్నారు.

సిఎం చిత్రపటంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు,నాయకులు

మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో సిఎం చిత్రపటం ఏర్పాటుపై

చైర్‌పర్సన్ వర్సెస్ కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం

సిఎం చిత్రపటం పెట్టడం కాదు మున్సిపల్ అభివృద్ధికి నిధులు తేవాలి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 4, ప్రభాతవార్త : కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచిపోతున్న ప్రొటోకాల్ ప్రకారం నేటికి మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో సిఎం చిత్రపటం ఏర్పాటు చేయకపోవడంతో ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మీ, శ్రీదేవి, పూర్ణిమ, కవిత, రియాజ్, పార్టీ నాయకులు అనంద్, ఎల్లం, మహేందర్‌లు సోమవారం సిఎం చిత్రపటాన్ని తీసుకవచ్చి ఏర్పాటు చేశారు. చైర్మన్ ఛాంబర్‌లో మాజీ సిఎం కెసిఆర్ ఫొటో అలాగే కొనసాగిస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అక్కడే ఉన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ కనకరాజు, కాంగ్రెస్ కౌన్సిలర్లు, పార్టీ నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చేటుచేసుకుంది. సిఎం ఫొటో తీసుకరావడం కాదు ఫొటోతో పాటు సిద్దిపేట అభివృద్ధికి నిధులు తీసుకరావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల వారికి సూచించారు. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు అన్ని వార్డులలో అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయిస్తుందని గత ప్రభుత్వం మాదిరి గా కక్షసాధింపు చర్యలకు కాంగ్రెస్ సర్కారు పాల్పడడం లేదన్నారు. కౌన్సిల్ సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్లపట్ల అగౌరవం వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది సరికాదని హెచ్చరించారు. చైర్మన్ మంజులకు పాలన చేతగాకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

శ్రీనిధికి బాల సాహిత్య పురస్కార అవార్డు అందజేత



పురస్కారం అందుకుంటున్న విద్యార్థి శ్రీనిధి

కోహెడ, ఆగస్టు 4, ప్రభాతవార్త : హైదరాబాద్‌కు చెందిన మాచిరాజు బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కోహెడ మండలంలోని శనిగరం ఉన్నత పాఠశాల విద్యార్థి టి.శ్రీనిధి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. శ్రీనిధి శ్రద్ధ అనే కథకు గాను నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రం, చందమామ కథలు పుస్తకాలు బహుకరించారు. కార్యక్రమంలో పలు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు. శ్రీనిధికి శిక్షణ ఇచ్చిన తెలుగు భాష ఉపాధ్యాయులు రచ్చ జగన్‌ను హెచ్ఎం సరళ,ఉపాధ్యాయులు అభినందించారు.

కాశీ పీఠాధిపతికి పూర్ణకుంభంతో స్వాగతం

పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న భక్తులు

సదాశివపేట, ఆగస్టు 4(ప్రభాతవార్త): సోమవారం సదాశివపేటకు వచ్చిన కాశీ పీఠాధిపతి చంద్రశేఖర శివయోగిస్వామికి భక్తులు పూర్ణ కుంభంతో స్వాగతం పలుకారు.భక్తి శ్రద్ధలతో స్వామి వారికి పాదుకా పూజ నిర్వహించారు.ప్రజలు సుఖశాంతులతో ఉండేలా దీవించాలని కోరారు.

ఎస్సీ హాస్టల్‌కు ప్రహరీగోడ నిర్మించాలి

అదనపు కలెక్టర్‌కు వినతి

గజ్వేల్ టౌన్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):

గజ్వేల్ పట్టణంలోని ఎస్టీ హాస్టల్‌కు ప్రహారీగోడ నిర్మించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి సోమవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏగొండస్వామి మాట్లాడుతూ ఎస్టీ హాస్టల్‌లో 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 46 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉందని, హాస్టల్‌లో వసతులు కూడా సరిగ్గా లేవని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని విద్యార్థులు భయపడుతున్నారని తెలిపారు. మూడునెలలుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలేదని అన్నారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ డిటిడబ్ల్యూఓను పిలిచి గజ్వేల్‌లోని ఎస్టీ హాస్టల్ ఎడ్యుకేషన్ హబ్‌లో ఉందా లేక వేరుగా ఉందా అని అడగడంతో వేరుగా ఉందని తెలుసుకొని వెంటనే ప్రహారీ గోడ నిర్మించాలని వారిని ఆదేశించినట్లు పేర్కొన్నారు.



ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న ఏగొండస్వామి

నులిపురుగుల నివారణకు 9 ఏళ్లలోపు

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర వేయించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

నులిపురుగుల నివారణకు 1 నుంచి 9 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర వేయించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. ఈనెల 11న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్‌హమీద్‌లతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.జిల్లాలో 1 నుంచి 9 ఏళ్లలోపు 2,29,361 మంది పిల్లలు ఉన్నారని తెలిపారు. 11న జాతీయ నులిపురుగుల నివాణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 2461 కేంద్రాల ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. పిల్లలలో నులిపురుగుల సంక్రమణ ప్రభావం వలన రక్తహీనత, చురుకుదన, పోషకాహార లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత, ఆందోళన,కడుపునొప్పి వికారం,విరేచనాలు లాంటి దుష్ప్రభావలు కనిపిస్తాయన్నారు. అల్బెండజోల్ మాత్రతో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. 11న మాత్రలు తీసుకొని పిల్లలకు 18న ఆరోగ్య సిబ్బందిచే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పిల్లలు మధ్యాహ్నా భోజనం చేసిన తర్వాతనే మాత్రలు వేయాలన్నారు.



టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

విద్యా, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పాల్గొని అర్హులైన పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వంద శాతం పంపిణీ చేయాలి ఆదేశించారు. సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ ధనరాజ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి వేదిక

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజావాణి ద్వారా వచ్చిన ఆర్జీలను పరిశీలించి శనివారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గిరిమాఅగ్రవాల్, అబ్దుల్ హమీద్‌లతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన వేదిక గా నిలుస్తుందన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యమని ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉంచుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్వో నాగరాజమ్మ, వివిధశాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టడమే నాయిని, మల్లారెడ్డి లక్ష్యం

గజ్వేల్ ఎఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి

గజ్వేల్, ఆగస్టు 4 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియను రచ్చ చేసేందుకు ప్రతాప్‌రెడ్డి కుట్ర పన్నగా, అందులో నాయిని యాదగిరి, మల్లారెడ్డిలు పావులుగా మారినట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్‌లు విమర్శించారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో తమకు ఎలాగూ స్థానం లేదని గ్రహించినవారు ప్రభుత్వానికి మంచిపేరు రాకుండా, మంత్రి వివేక్‌వెంకటస్వామి సభను రచ్చ చేసేందుకు ముందే ప్లాన్ సిద్ధం చేసుకున్నట్లు సమాచారం ఉందన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో పంపిణీ ప్రక్రియను పండగ వాతావరణంలో జరిపేందుకు నిర్ణయం తీసుకోగా, ఆయన నేతృత్వంలో మంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చినట్లు తెలిపారు. వర్గల్, ములుగు,మర్కుక్, జగదేవ్‌పూర్ మండలాల పరిధిలో ప్రశాంతంగా జరగగా, గజ్వేల్‌లో మాత్రం రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభించడానికి మంత్రి సిద్ధమవుతున్న తరుణంలో నాయిని యాదగిరి, మదూరి మల్లారెడ్డితోపాటు మరో ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి ప్రయత్నంచేశారని ఆరోపించారు. కాంగ్రెస్

మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే విధంగా కోవర్టు రాజకీయాలు చేస్తూ వారు కుట్ర పన్నినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎలాంటి ఆహ్వానం లేకుండానే వారు పోలీసుల కన్నుగప్పి సభ ప్రాంగణంలోకి చొచ్చుకొని వచ్చినట్లు తెలిపారు.

ఈ క్రమంలో వారు పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మంత్రిని తప్పుదోవ పట్టించే విధంగా వాగ్వాదానికి దిగినట్లు చెప్పారు. మంత్రికి నర్సారెడ్డి నేతృత్వంలో భారీ కాన్వాయ్ మధ్య స్వాగతం పలకగా జీర్ణించుకోలేకపోయారన్నారు. అన్నం పెట్టినవారికి సున్నం పెట్టడం యాదగిరి, మల్లారెడ్డిలకు మొదటి నుండి ఉన్న నైజం అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మండలానికి ఇద్దరు ముగ్గురిని పోగుచేసుకొని గొడవలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని, వారి పద్ధతి మార్చుకోకపోతే తగిన శాస్తి చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ నాయకుడు సమీర్, మాజీ కౌన్సిలర్ నక్క రేగొండగౌడ్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి నక్క రాములుగౌడ్, మాజీ ఎంపిటిసి అంజియాదవ్, గాడిపల్లి శ్రీను, చెప్యాల శేఖర్, కొనమైన కన్నా యాదవ్, అజ్గర్, బెజుగామ శివారెడ్డి, దప్పు గణేష్, బాలు, అరుణ్, సుంకం సురేష్, మన్నె అరుణ్, శ్రావణ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, జహీర్, ఏఎంసి డైరెక్టర్లు డాక్టర్ వాహిద్, అక్కారం యాదగిరి, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, నాచారం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, మల్లారెడ్డి, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : మాజీ ఎమ్మెల్యే

పెద్దశంకరంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. అన్నివర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నారాయణఖేడ్ ప్రాంతంలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్, సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ, బిజెవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణ. నాయకులు అనిల్ కుమార్, రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు

కార్యకర్తలకు అండగా ఉంటా

కొండాపూర్, ఆగస్టు 4(ప్రభాతవార్త):

మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం కాంగ్రెస్ కార్యకర్తలతో టిపిసిసి జగ్గారెడ్డి సమావేశం నిర్వహించారు. ముఖ్య కార్యకర్తలను పిలిపించుకొని ఆయన సెంటిమెంటును గుర్తు చేసుకుంటూ రాంనగర్‌లో పెళ్లి చేయడం నా సెంటిమెంట్ అని అక్కడ ఎంత ఇబ్బందులు ఉన్నా అక్కడినుంచి నా రాజకీయ ప్రస్తావన కొనసాగిందని,అక్కడే జయరెడ్డి వివాహం చేయాలని నిశ్చయించుకున్నాను అన్నాడు. రిసెప్షన్‌ను గంజి మైదానంలో అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలు అందరిని అక్కడనే కలుసుకుంటానని తెలిపారు అదేవిధంగా స్థానిక సంస్థలు ఎన్నికల గురించి ప్రస్తావిస్తు మండలాల వారీగా ఉన్న నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ అప్పులు చేసిన సరే గెలిచి నా దగ్గరకు వస్తే అప్పులు ఎలా తీర్చాలో తర్వాత చెప్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చాడు. అదే సందర్భంలో కార్యకర్తలు నాయకులు అప్పలపాలవుతున్నారని నేను వాళ్ళందరికీ అండగా నిలుస్తానని అందులో భాగంగా ఎవరికైనా క్యాన్సర్ వ్యాధి ఉంటే వారికి ఆర్థిక సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కార్యకర్తలుగాని నాయకులుగాని వారి కుటుంబంలో ఆడపిల్లలు ఉంటే నా వంతు ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. కార్యకర్తల్లోని అక్క చెల్లెలుగాని తల్లిదండ్రులు గాని ఎటువంటి అనారోగ్యంనికి గురైన గాని వారికి ఆర్థిక సాయం అందజేస్తానని భరోసా ఇచ్చాడు. ఫోన్ అందుబాటు లేదని కొంత మంది అంటుంటారు ఫోన్ అందుబాటులో లేకున్నా

సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్న జగ్గారెడ్డి

మాట్లాడుతున్న జగ్గారెడ్డి

గాని పనులు మాత్రం చేస్తానని దీమా వ్యక్తం చేశారు. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలాల వారీగా ఒక్కొక్క నాయకులతో మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమీపిస్తున్న సమయంలో 2017లో రాహుల్ గాంధీ భారీ ఎత్తున సభ గురించి వివరించిన క్రమంలో ఆయనకు సన్నిహితంగా ఉండే కంది మండలం చేర్యాల్ ఆంజనేయులు చేసిన సహాయానికి గుర్తుచేసుకొని ఇప్పట్లో కోట్లాది రూపాయలు వచ్చే భూమిని గతంలో తక్కువ ధరకే అమ్మవలసి వచ్చింది అన్నారు. ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కార్యకర్తలు అర్థం చేసుకోవాలని కోరారు కార్యకర్తల త్యాగంతోనే రాజకీయం నడుస్తుందని కన్నీళ్లు పెట్టుకున్నారు.

కార్యకర్తలు, నాయకులు జగ్గారెడ్డిని ఓదార్చే ప్రయత్నంలో ఉన్న అక్కడ నుంచి వెళ్లిపోయాడు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభురామ్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట రూరల్, ఆగస్టు 4,ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లాలో ఈనెల 19 నుంచి 22 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) తెలంగాణ రాష్ట్ర నాల్గో మహాసభలను జయప్రదం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో రాష్ట్ర వమాసభలను జయప్రదం చేయాలని ముద్రించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 10 యేండ్ల ప్రస్థానంతో ముందుకు సాగుతున్న సీపీఐని ప్రజలతో మరింత మమేకం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర మహాసభలు కొనసాగుతాయన్నారు. అసంఘటిత కార్మికుల వేతనాల పెంపు కోసం సీపీఐ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. కేంద్ర సర్కారు బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దయనందరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్, అశోక్, శంకర్, భాస్కర్, జనార్ధన్, రూపేష్, బన్సీలాల్, సుధాకర్, మల్లేశం,చంద్రం,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి మండలంలో 468 మందికి

రేషన్‌కార్డులు మంజూరు : ఎమ్మెల్యే

కంగ్టి, ఆగస్టు 4, ప్రభాతవార్త : నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో నూతన రేషన్‌కార్డులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంగ్టి మండలంలోనే నూతన రేషన్ కార్డులు మొత్తం 468 మంది లబ్ధిదారులకు మంజూరయ్యాయని, ఇంకా మిగిలి ఉన్న లబ్ధిదారులకు త్వరలో మంజూరు అవుతాయానీ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక ఎంతో ఇబ్బందులు ప్రజలు ఎదుర్కున్నారని ఏది జరగాలన్న ఏది కావాలన్నా రేషన్ కార్డు అవసరం ఆరోగ్య శ్రీ కావాలన్నా, ఇన్కమ్ సర్టిఫికెట్ కావాలన్నా విద్యార్థుల విద్య కొరకు రేషన్ కార్డు అవసరం ఉందని ఇట్టి విషయం గమనించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు ప్రజలకు అందిస్తే ఎక్కువ పథకాలు ఇవ్వాల్సి వస్తుందని రేషన్ కార్డులు ఇవ్వలేదని కానీ మా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు అందిస్తున్నాం అని ఎమ్మెల్యే అన్నారు. ఏ పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రతి ఒక్క పథకం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంలో బాగంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలను బహు పేదలకు అందిస్తున్నాం అని వారు అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రెండు లక్షల కన్నా తక్కువ ఉన్న రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 9 రోజుల్లోనే 9000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని, పేద ప్రజల కోసం నాణ్యమైన సన్నబియ్యాన్ని ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మండల ఎమ్మార్వో, మండల ఎంపీడీవో ప్రభుత్వం ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇందిరా మహిళల లబ్ధిదారులు, రేషన్ కార్డు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

శాంతినగర్ తండా

మాజీ సర్పంచ్ మృతి

నాగల్‌గిద్ద, ఆగస్టు 4 ప్రభాతవార్త : మండల పరిధిలోని శాంతినగర్ తండా తాజా మాజీ సర్పంచ్ ఉమ్ల నాయక్(78) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ సర్పంచ్ ఉమ్లనాయక్ తండా అభివృద్ధికి చేపట్టిన పనులను తండావాసులు గుర్తు చేసుకున్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

చిన్నశంకరంపేట, ఆగస్టు 4,ప్రభాతవార్త: గుర్తు తెలియని యువకుని మృదేహం లభ్యమైన సంఘటన చిన్నశంకరంపేటలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... చిన్నశంకరంపేట పట్టణ శివారులో జీకె వైర్ పరిశ్రమ వద్ద నాగ సిద్దవ్వ బీడు భూమిలో గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. పరిశ్రమ సమీపంలోని బీడు భూమిలో మతి స్థిమితం లేని గుర్తు తెలియని యువకుని మృదేహం లభ్యమైనట్లు తెలిపారు. 35 నుండి 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు దొరకలేదని తెలిపారు.ఈ వ్యక్తి గుర్తుపడితే చిన్నశంకరంపేట పోలీసులను సంప్రదించాలని తెలిపారు. పంచాయతీ ఈవో ప్రదిప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

చిన్నశంకరంపేట, ఆగస్టు 4,ప్రభాతవార్త: చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. మండల పరిధి గవ్వపల్లి చౌరస్తా వద్ద ఉన్న రైతు వేదిక సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నారన్నా పక్కా సమాచారంతో దాడులుచేయగా నలుగురు అక్కడికక్కడే పట్టుబడగా, ముగ్గురు పారిపోయినట్లు తెలిపారు. సంగాయపల్లికి చెందిన బాబు, గవ్వలపల్లి కోయ్యమర్రి తండాకు చెందిన ప్రభాకర్, తూప్రాన్‌కు చెందిన నందా, సిద్దిపేట జిల్లా, ప్రజ్ఞాపూర్‌కు చెందిన శ్రీరామ్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. శెట్టిపల్లికి చెందిన కుమార్, గవ్వలపల్లికి చెందిన శంకర్, కేశవులు అక్కడి నుండి పారిపోయినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుండి ఒక ఇన్నోవా కారు, రెండు ద్విచక్రవాహనాలు, 5 చరవాణులను స్వాధ

పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పథకాలు

-పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న ధారాసింగ్

పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదల కోసమేనని పీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రం లో నూతన రేషన్ కార్డులను 151 మంది లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, నాడు, నేడు ఇందిరమ్మ రాజ్యంలో రేషన్ కార్డులను అందజేసిన ఘనతప్రజాప్రభుత్వానికే దక్కిం దని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి. రియాజ్, డిసిసి ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుకొం డపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీన్‌కుమార్ గుప్తా, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు శోభారాణి, తాండూరు ఎఎంసి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యులు విద్యాసాగర్, షబ్బీర్, గ్రామ కమిటి అధ్యక్షులు డివై నర్సిములు, మాజీ వార్డు సభ్యులు ఫయాజ్, మల్లేశం, కోటపల్లిఏఎంసి డైరెక్టర్ ఇక్బాల్, నాయకలు ఆనంద్ చారీ, మీనాజ్, మాజీ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ బుజ్జమ్మ, మాజీ సర్పంచ్ ఎర్రబాలప్ప, శంకర్ నాయక్, కోళ్ళ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డ మనుగడకు ముర్రు పాలు ఎంతో శ్రేష్టం

..అంగన్‌వాడి టీచర్ గొబ్బురు లక్ష్మి

మంబాపూర్‌లో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు

పెద్దేముల్, ఆగస్టు 4,ప్రభాతవార్త: బిడ్డ మనుగడకు, అభివృద్ధికి ముర్రు పాలు ఎంతో శ్రేష్టమని అంగన్‌వాడి టీచర్ గొబ్బురు లక్ష్మి అన్నారు. సోమవారం పెద్దేముల్‌మండలం మంబాపూర్ అంగన్‌వాడి సెంటర్-1లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్ లక్ష్మి మాట్లాడుతూ ఒక తల్లితన బిడ్డకు ఇవ్వగలిగే మొట్టమొదటి కానుక పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడమని అన్నారు. ముర్రు పాలు రోగ నిరోధక శక్తిని పెంచి అనేక వ్యాదులనుంచి బిడ్డను రక్షిస్తాయని అన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టిం చాలని అన్నారు. ఈ ఆరు నెలల్లో బిడ్డ ఎదుగుదల, అభివృద్ధికి అవసం మైన పోషకాలన్ని తల్లిపాలలోనే లభిస్తాయని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ భారతి, ఎఎన్ఎం కవిత, యంపిహెచ్ఏ హరిశంకర్, ఎంఎల్‌హెచ్‌పి రసూల్, ఆశావర్కర్ బాగ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులను అందించిన ఘనత కాంగ్రెస్‌దే

-సీనియర్ నాయకులు శేఖర్

పెద్దేముల్, ఆగస్టు 4, ప్రభాతవార్త: నాడు, నేడు రేషన్‌కార్డులను అందజే సిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేఖర్ అన్నారు.సోమవారం పెద్దేముల్ మండలం నాగులపల్లిలో నూతన రేషన్‌కార్డులను లబ్దిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వ హయంలోనే నాడు, నేడు రేషన్‌కా ర్డులను, ఇందరిమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎ స్ పాలనలో ఒక్క రేషన్‌కార్డు, ఒక్కడబుల్ బెడ్ రూం ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ మాటల ప్రభుత్వమని, కాంగ్రెస్ చేతల ప్రభుత్వమని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కేసాధ్యమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, జె.శ్రీనివాస్, హెచ్ఏ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించండి

దౌల్తాబాద్,ఆగష్టు 4,ప్రభాతవార్త:

దౌల్తాబాద్ మండలంలోని దేశాయ్‌పల్లి గ్రామపంచాయితీ పరిధిలోని బదిగోనిబాయి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో విద్యకు,ఉపాదికి, అత్యవసర వైద్యం వంటి కనీస వసతులకు నోచుకోలేక జీవనం సాగిస్తు న్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదాలు సంభవించిన ప్పుడు అంబులెన్స్ రావాలంటే కిలోమీటర్ దూరంలో ఉన్న గేట్ దగ్గర నిలపెట్టి అక్కడివరకు మోసుకెళ్లె దుర్భర పరిస్థితి నెలకొందన్నారు.తమ బాధలు కళ్లారా చూస్తున్న నాయకులకు చలనం లేకపోవడం బాధాకర మని,ఎంతో భవిష్యత్తు ఉన్న తమ పిల్లల చదువులను దృష్టిలో ఉంచుకో నైనా తమ గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ యువకులు,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రారంభించాలి : ఎంపిడిఓ

ఇండ్ల నిర్మాణమును పరిశీలిస్తున్న ఎంపీడీఓ గ్యామా

దోమ.ఆగస్టు 4 ప్రభాతవార్త. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలనిదోమ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామ అన్నారు.సోమవారం నాడు మండల పరిధిలో బాస్‌పల్లీ ,పాలెపల్లి,గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము చేపట్టిన సందర్భముగ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయడం జరిగిందని అన్నారు.ఇండ్లు మంజురు అయి లబ్దిదారులకు ప్రొసిడింగ్‌లు కూట అందించడము జరిగిందని కాని కొందరు ఇప్పటి వరకు ఇండ్ల నిర్మా ణం మెదలు పెట్టలేదని అన్నారు.ఇండ్లు మంజురుఅయిన వారు వెంటనే పనులు ప్రారంబించాలని లబ్దిదారులకు సూచించారు.మొదటగా ఇందిర మ్మ ఇండ్లుబేస్మెంట్ వరకు పనిచేసిన వారికి లక్ష రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడంజరిగిందని అన్నారు.మిగితా పనులు పూర్తి చేసిన వారికి రికార్డ్ చేసి వెంటనే బిల్లులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పనులు ప్రారంబించేందుకు మండలంలోని ఆయాగ్రామల ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులకు తగు సలహాలు,సూచనలు ఇవ్వాలని కోరారు.

సిసి కెమేరాల ఏర్పాటు అభినందనీయం..

దుద్యాల్, ఆగష్టు 4, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిల్కుల్ మైల్వార్ గ్రామంలో ఆవుటి రాములు తన షాప్ తో పాటు గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో నే ను సైతం కార్యక్ర మంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేశారు. ఎస్సై యాదగిరి అతనిని అభినందిస్తూ.. ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని దుకాణము, ఇంటి యజమా నులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన దొంగతనాల నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పోలీసు అధికారి శంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపిన సిఎం రేవంత్ రెడ్డి

నాయకులు, సెలబ్రెటీలు సైతం డ్రగ్స్‌కు బానిసలు అయ్యారు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన విమర్శలు

డ్రగ్స్‌కు వ్యతిరేఖంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు4) : తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల లో విచ్చలవిడిగా డ్రగ్స్ దందాలు నడిచాయని, నాయకులు సైతం డ్రగ్స్‌కు బానిసలు అయ్యారని, భవిష్యత్తు ఉన్న రాష్ట్రాన్ని నాశనం చేశారని, యువతను మత్తు వైపు ప్రేరేపితం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యంతో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణగా మార్చేందుకు ఉక్కుపాదం మోపారని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ఈడెన్ ప్లాజాలో యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక విజయ కార్డియాక్ ఆసుపత్రి అధినేత డాక్టర్ చందులాల్ రాథోడ్ సౌజన్యంతో సుమారు 1500 మంది విద్యార్థులతో డ్రగ్స్ ఫ్రీ షాద్‌నగర్ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, యాంటీ నార్కోటిక్ బ్యూరో పి.సీతారాం, డీఎస్పీ సైదులు, ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని, మత్తు పదార్థాలకు వ్యతిరేఖంగా విద్యా ర్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు విద్యార్థులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మత్తుకు బానిసలుగా మారి వారి ఆశయా లను వమ్ము చేయకూడదని కోరారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్రంలో గత పదేళ్లలో డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలు విచ్చలవిడిగా వాడేవారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో వాటిని నిర్మూలించేందుకు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాయకులు సైతం డ్రగ్స్‌కు బానిసలు అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. యాంటీ నార్కోటిక్ బ్యూరో పి.సీతారాం, డీఎస్పీ సైదులు, ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా ఆయా సంస్థలకు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థులు అందరు కలిసి డ్రగ్స్ నిర్మూల న అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు. యునైటెడ్ యూత్ కరేజ్ ఫౌండేషన్ నిర్వాహకులను ఎమ్మెల్యే శంకర్, ఆయా శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, డాక్టర్ చందులాల్ రాథోడ్, మహిళా న్యాయవాది సబియా సుల్తానా, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, లింగా రెడ్డిగూడ అశోక్, యూత్ కరేజ్ అసోసియేషన్ నిర్వాహకులు ఉస్మాన్, సోహెల్, ముతలీఫ్ జామి, వంశీకృష్ణ, అక్రమ్, షోయబ్, నాగరాజు, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి : సత్యనారాయణ రెడ్డి, యాదవ రెడ్డి

షాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘం నాయకులు.

షాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త: రైతుల విద్యుత్ సమస్యలు పరిష్క రించి ఇబ్బందులు లేకుండా చూడాలని భారతీయ కిసాన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, యాదవ రెడ్డిలు అన్నారు. షాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భారతీ య కిసాన్ సంఘము సభ్యులతో సోమవారం సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశానికి మండల విద్యుత్ అధికారి కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాందార్ ఖాన్ పేట గ్రామంలో మేకల మహేందర్ అనే రైతు గేదె విద్యుత్ ప్రమా దంతో మృతి చెందిందని, నష్టపరిహారం అదే విధంగా చూడాలని విద్యుత్ అధికారిని కోరారు. అలాగే విద్యుత్ షాక్ తో చనిపోయిన పశువుకు గ్రామపంచాయతీ నుండి ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని విద్యుత్ అధికారులు అడుగుతున్నారని, పంచాయతీ అధికారులు ఇవ్వ డం లేదని తెలిపారు. దీనిపై ఎంపీడీవో ను సైతం కలిసి విన్నవించా మన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికా రులు మానవతా దృక్పథంతో అనుసరించాలని కోరారు. విద్యుత్ సమ స్యలను పరిష్కరిస్తానని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూస్తానని విద్యుత్ ఏఈ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యవర్గ సభ్యులు చంద్రయ్య గౌడ్, నరసింహారెడ్డి, సోలిపేట కృష్ణ, కేశ గూడెం ఒగ్గు మల్లేష్, ఒగ్గు చెన్నయ్య, రవి, చంద్రారెడ్డి, రైతులు గౌతమ్, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

రంగారెడ్డి అర్బన్,ఆగష్టు04,ప్రభాతవార్త:-

రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు మరి యు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ ఎంప్లా య్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించిందని, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. తరువాత, రాష్ట్రంలోని ప్రైవేట్ సంస్థలలో నిరుద్యోగ యువతకు నిరంతర ఉపాధి కల్పించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆధారితమైన దీనినిగి వెబ్‌సైట్‌ను గత సంవత్స రం డిసెంబర్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఈ వెబ్‌సైట్‌లో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని మరియు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా, వారు విద్యా అర్హతలు, నైపుణ్యాలు వంటి ప్రాథమిక సమా చారంతో వారి ప్రొఫైల్‌లను పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు వారి నైపుణ్యాలు, విద్యా అర్హతలు, నివాస ప్రాంతం మొదలైన వాటి ఆధారం గా ఉద్యోగ సమాచారం అందించబడుతుందని, తయారీ, ఐటీ, ఫార్మా, వ్యవసాయ యజమానులు ఈ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో నమోదు చేసుకుని, అవసరమైన నైపుణ్యాలు, అనుభవం మరియు అర్హతలను తెలియజేస్తూ ఉద్యోగ సమాచారాన్ని అందిస్తారని కలెక్టర్ వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ నిరుద్యోగులకు మరియు ఉద్యోగస్థులకు మధ్య ప్రధాన వారధిగా పనిచే స్తుందని, యువత కోరుకునే నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి వివిధ నైపుణ్య శిక్షణ సంస్థలు అందించే కోర్సుల సమాచారాన్ని కూడా అందిస్తుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఐటీలు, పాలిటెక్నిక్‌లు, డిగ్రీలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన శిక్షణ, వాటిని పూర్తి చేసిన వారికి శిక్షణా కోర్సుల గురించి కూడా ఇది సమాచారాన్ని అంది స్తుందని ఆయన అన్నారు. ప్రైవేట్ రంగంలో నిరంతర ఉపాధి లక్ష్యం గా ప్రారంభించిన ఈ డీఈఈటీలో వెంటనే నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డిఆర్ఓ సంగీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు రావాల్సిన బకాయిలు చెల్లించాలి

..జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,పలువురు నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధుల దృశ్యం

కీసర, ఆగస్టు 4, ప్రభాతవార్త

కీసరలోని స్నేహ మహిళా సొసైటీ నాగారం, రాంపల్లి గ్రామాల మహి ళా సంఘాలకు రావాల్సిన బకాయిలు చెల్లించటానికి చర్యలు తీసుకో వాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కె.చంద్రారెడ్డితో పాటు పలువురు కలిసి విన్నవించారు. సోమవారం వారు కీసర మండలం నుంచి జిల్లా కలెక్టరే ట్‌కు విచ్చేసి ప్రజావాణిలో వినతిపత్రాన్ని వారు ఆయనకు అందజేశారు. అయితే పలు మహిళా సంఘాలను స్నేహ మహిళా సొసైటీ కీసరలో 2018సంవత్సరం వరకు కొనసాగించటం జరిగిందన్నారు. ఆ తరువాత ఏరియా బ్యాంకులకు మా సంఘాలను మార్చుకోవటం జరిగిందని మహిళా సంఘాల వారు పేర్కొన్నారు. స్నేహాసొసైటీలో ఉన్న ప్రతి సం ఘానికి సొసైటీ లాభాలను 10వేల రూపాయల చొప్పున డివిడెంట్లు ఇవ్వాలని సొసైటీ గతంలో తీర్మాణం చేసిందన్నారు. కాని నాగారం, రాంపల్లిలో ఉన్న సంఘాలకు ఎటువంటి డివిడెంట్లు ఇప్పటి వరకు ఇవ్వటం లేదన్నారు. సంఘాల అభ్యర్థన మేరకు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి స్పందించటం జరిగి ఈ విషయాన్ని కలెక్టర్, అదనపు కలెక్టర్, డిఆర్‌డిఎ అధికారి దృష్టికి తీసుకరావటం జరిగిందని మహిళా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మహిళా సంఘాలకు రావాల్సిన బకాయిలను చెల్లించటానికి తగు చర్యలు తీసుకోవాలిన మాజీ చైర్మన్ చంద్రారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజి శ్రీనివాస్‌గౌడ్, బిజెపి నాయకులు ఆర్.రవీందర్‌రెడ్డి, జె.నరేశ్, మహిళా మోర్చ అధ్యక్షురాలు జ్యోతిపాండే, జె.కృష్ణవేణి, విజయలక్ష్మి, పలువురు పాల్గొన్నారు.

వైభవంగా కట్ట మైసమ్మ విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు నిరటి లక్ష్మీ శ్రీనివాస్

ధారూరు, ఆగష్టు 4, ప్రభాతవార్త:

ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో కట్ట మైస్మ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వ హించారు. నాగారం పెద్ద చెరువు కట్ట మీద నూతనంగా ఆలయానికి నిర్మించిన మాజీ వార్డ్ సభ్యులు నిరటి లక్ష్మీ శ్రీనివాస్ దేవాలయంలో పండితులతో అమ్మావారి విగ్రహ ప్రతిష్టాపన చేయించారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ హ ఎమంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నరోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

తల్లిపాలతో బిడ్డకు ఎంతో ఆరోగ్యం : టీచర్ అనిత

తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్ అనిత,

కోట్‌పల్లి, ఆగస్టు 4,ప్రభాతవార్త;

తల్లిపాలతో బిడ్డకు ఎంతో ఆరోగ్యమని అంగన్‌వాడీ టీచార్ అనిత అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల పరిధి లోని మోత్కుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా అమె మాట్లాడుతూ. శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టడం అదే విధంగా ముర్రుపాల ప్రాముఖ్యతపై గర్భిణీ స్త్రీలకు మరియు బాలెంతలకు అవగాహన కల్పిం చారు. తల్లి శిశువుకు ముర్రు పాలు ఇవ్వడం వల్ల మెదడు ఎదుగుదలలో జ్ఞానప శక్తి పెంపొందించడానికి తల్లిపాలు ఎంతగానే ఉపయోగపడుతాయన్నారు. ముర్రు పాలు వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.అనంతరం అన్నప్రా సన, అక్షరాభ్యాసము చేయించారు. ఈకార్యక్రమంలో స్కూల్ టీచార్ అమూల్య, అశావర్కర్ వినోద, గర్భిణీలు, బాలెంత లు, తదితరులు పాల్గొన్నారు,

రాష్ట్ర కౌన్సిల్ సభ్యునికి అభినందనల వెల్లువ

నర్సింలు గౌడ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

బొంరాస్‌పేట్, ఆగష్టు 4, ప్రభాతవార్త ః సీఎం రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు ప్రధాన అ నుచరుడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గండీడ్ నర్సింలు గౌడ్‌కు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా పార్టీ అధిష్టానం నియమించడం తో ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆ పార్టీ కి చెందిన ముఖ్య నేతలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రా రెడ్డి లు నూతనంగా నియమితులైన కౌన్సిల్ సభ్యునికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి మండలం పై ప్రత్యేక దృష్టి సారించి అన్నింటా సముచిత స్థానం కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అహర్నిశలు పార్టీ కై కష్ట పడే ప్రతి కార్యకర్త కు సమయా నుసారంగా పార్టీలో తగిన గుర్తింపు ఖచ్చితంగా లభిస్తుందని నేతలు తెలిపారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకంతో రాష్ట్ర స్థాయి భాద్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి కి ఎప్పుడూ ఋణపడి ఉంటానని నమ్మకాన్ని వమ్ము చేయక నిరంతరం పార్టీ అభ్యున్నతి కి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మహంతి పూర్ మాజీ సర్పంచ్ మొగులయ్య, పోలేపల్లి గోపాల్ గౌడ్ ఉన్నారు.

అర్హులందరికీ ఆహార భద్రత కార్డులు

ఆహార భద్రత కార్డులు అందజేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నర్సింలు గౌడ్

బొంరాస్‌పేట్, ఆగష్టు 4, ప్రభాతవార్త ః సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఆహార భద్రత కార్డులు అందించడం జరుగు తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యుడు గండీడ్ నర్సింలు గౌడ్ అన్నా డు. సోమవారం మండల పరి ధిలోని బురహాన్‌పూర్, సాలిం డా పూర్ గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన నూత న ఆహార భద్రత కార్డుల స్థానిక ముఖ్య నేతలతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బారాస ప్రభుత్వ పాలనలో అర్హులైన పేద ప్రజలకు ఒక్కరికీ కూడా ఆహార భద్రతా కార్డు అందలేదని గుర్తు చేస్తూ బారాస ది ప్రజా వ్యతిరేక పాలనని దుయ్యబట్టారు. ఇచ్చిన మాటకు కట్టుబడ్డ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందిస్తున్నట్టు ఆయన తెలిపాడు. ఇది నిరంతర ప్రక్రియని ఇంకెవరైనా అర్హులు ఆహార భద్రత కార్డు కై దరఖాస్తు చేసుకోకుంటే వెంటనే చేసుకొని ప్రజా పాలనలో లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్ రాములు గౌడ్, రామచంద్రా రెడ్డి, ప్రకాష్ గౌడ్, భీమయ్య గౌడ్, రాజేశ్వర్ గౌడ్, కుమ్మరి కిష్టప్ప, విశ్వ నాథం ఉన్నారు.

సిఎం సహాయ నిధి నిరుపేదలకు వరం



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న నాయకులు

దుద్యాల్, ఆగష్టు 04, ప్రభాతవార్త: మండల పరిధిలోని సంట్రకుంట తండాకు చెందిన చందునాయక్ అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రెసిడెం ట్ రవినాయక్ పంపిణీ చేశారు. చందు నాయక్ కు రూ.40,000, చెక్కును నియో జకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి ఆదేశా నుసారం పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆర్థిక స్తోమత లేని బాధితుల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

బిజెపి మండల అధ్యక్షురాలు స్వరూప

కొమురవెల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్‌లో సోమవారం బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆ గ్రామ 13,14వ బూత్ అధ్యక్షులు శ్రీరాముల ప్రకాష్, దండు బాలచందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప పాల్గొని మాట్లాడారు. ప్రధానిమోడీ నాయకత్వంలో దేశంలో 11 ఏళ్ల సుపరిపాలన సాగుతుందన్నారు. కేంద్ర సర్కారు ఇస్తున్న నిధులతో నేడు గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. యువకులు, రైతులు, మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి మోడీ సర్కార్ కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి అండగా నిలువాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కొంతం రాజు, బచ్చలి రాజు, తేలు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్ల కోసం పోరాటం

ఢిల్లీకి వెళ్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

నంగునూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలనే డిమాండ్‌తో ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఢిల్లీకి బయలుదేరారు. ఉద్యమయంలో భాగంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ అసెంబ్లీ ఇన్‌చార్జి రాకేష్‌యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ అలీ, కర్రె మధు,నాయకం సాయికుమార్ ఢిల్లీకి వెళ్లారు.

తల్లి పాలతో బిడ్డకు ఆరోగ్యం

తల్లిపాలపై అవగాహనకల్పిస్తున్న గ్రామకార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు

గజ్వేల్ టౌన్, ఆగస్టు 4 (ప్రభాతవార్త): తల్లి పాలతో బిడ్డకు మంచి ఆరోగ్యం లభిస్తుందని బండారుపల్లి గ్రామకార్యదర్శి అశ్విని, అంగన్వాడీ టీచర్లు రాణమ్మ, రేణుకలు అన్నారు. తొగుట మండలం బండారుపల్లి గ్రామంలోని 1, 2వ అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లి పాలలో శిశువుకు అవసరమైన పోషకాలు ఎక్కువగా ఉంటాయని, శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలన్నారు. శిశువుకు ఆరు నెలల వరకు తల్లిపాలు తాగిస్తే వారిలో రోగ నిరోధకశక్తి పెరిగి వ్యాధుల నుండి రక్షిస్తాయని, శిశువు ఎదుగుదల బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ కవిత, ఆయమ్మలు వరలక్ష్మి, విజయ, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

దాతర్‌పల్లిలో బిజెపి బూత్ కమిటీ సమావేశం

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

గజ్వేల్ టౌన్, ఆగస్టు 4 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం దాతర్‌పల్లి గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు యెల్లు రాంరెడ్డి, మాదాడి జశ్వంత్ రెడ్డి, కుడిక్యాల రాములు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్‌ల ఆదేశాలతో బూత్ కమిటీ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు మల్లం సుమతి, రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంచంద్రాచారి, దేవేందర్, ప్రధాన కార్యదర్శులు ఇప్ప స్వామి, బారు అరవింద్, బూత్ అధ్యక్షుడు రాజు, బిజెవైఎం మండల అధ్యక్షుడు జూపల్లి సాయికిరణ్, శివప్రసాద్, ప్రసాద్, శివకుమార్, యాట వేణు, బారు కార్తిక్, రవీందర్, బాసు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

చిన్నశంకరంపేట, ఆగస్టు 4,ప్రభాతవార్త: మరుగుదోడ్లు ఆత్మగౌరవం కోసమని, ప్రతి ఇంటికి మరుగుదోడ్లు తప్పనిసరిగా నిర్మించుకోవాలని తదితర అంశాలపై కళాబృందం కో ఆర్డినేటర్ శివోల్ల కృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్, పౌరసరఫరాల శాఖ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధి శాలిపేటలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చేత పాటల రూపంలో అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు, యవత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని, మరుగుదోడ్లు వంటి అంశాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆస రామారావు, ఎల్లయ్య, నర్సయ్య, సిద్దులు, ఎల్లయ్య, శేఖర్, విజయలక్ష్మి, కారంగుల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

శాలిపేటలో అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

అభివృద్ధి బిజెపితోనే సాధ్యం : ఎమ్మెల్సీ

గుమ్మడిదల ఆగస్టు 4 ప్రభాతవార్త : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం మండల బిజెపి అధ్యక్షుడు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చిన్న మెయిల్ అంజిరెడ్డి పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో "మార్పు" పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందన్నారు.తెలంగాణలో 10 ఏళ్ల బిఆర్ఎస్ ఆరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది. నెరవేర్చని హామీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్తం ఆర్థిక విధానాలు పేదలు, అణగారిన వర్గాల పట్ల నిరక్ష్యం తెలంగాణలో కొనసాగుతున్నాయి.

గడప కడపకు కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందూ దొందే

అవినీతికి కంచుకోట కాంగ్రెస్ అవినీతిపై కట్టిన కోట బీఆర్ఎస్ కల్వకుంట్లది కుటుంబ పాలన ఢిల్లీ నుండి సాగుతోంది కాంగ్రెస్ పాలన కేసీఆర్ దేమో ఫామ్ హౌస్ పాలన, కాంగ్రెస్ దేమో ఢిల్లీ పాలన ఊరూరి గోస నెరవేరని బాస స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్, పదవి కాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లుల కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు

కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్లు

విద్యుత్ కోతలు, అంసపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతు భరోసా లేకపోవడంతో,అన్నదాతల అష్ట కష్టాలు, నిరుద్యోగ భృతి ఇవ్వక, జాబ్ నోటిఫికేషన్లు లేక యువత గోసలు ..2,500 ఆర్థిక సాయం, ఉచిత స్యూటీలు, కల్యాణలక్ష్మి, తులం బంగారంకోసం ఆడబిడ్డల ఎదురుచూపులు మిగులు నుండి లోటు రాష్ట్రంగా తెలంగాణ. కొనసాగుతున్న అప్పుల తిప్పలు గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్‌స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ మూసీపై కన్నేసిన కాంగ్రెస్ బీఆర్ఎస్ కు ఏటీఎంగా కాళేశ్వరం హైడ్రాతో కాంగ్రెస్ దందాలు ధరణితో బీఆర్ఎస్ భూకబ్జాలు ఇలా ఎన్నో రకాల మోసాలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ మార్చారని అన్నారు.దేశంలో గత 11 ఏండ్లగా ప్రజలకు అవినీతి రహిత, సూపరి పాలన అందుతుంది.మహా సంపర్క అభియాన్ కింద కేంద్రం ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యం చేయండి. మోస పూరిత కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. మహిళలు, రైతులు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుంది.గతంలో ప్రభుత్వం రూ.100 పంపిస్తే లబ్దిదారులకు రూ.25 అందేవి.. కేంద్ర ప్రభుత్వం మోదీ కృషితో పూర్తి పారదర్శకంగా ఎలాంటి అవినీతి కి తావులేకుండా డీ బీ టీ ద్వారా సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలువడం ఖాయం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారు. ప్రజలు ఆ రెండు పార్టీలను నమ్మే పరిస్థితి లేదు. బిజెపి కార్యకర్తలు చురుకుగా పని చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే కార్యకర్తలే పార్టీ కి బలం అన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి,బీజేపీ కార్యవర్గ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, యాదగిరి, అంజి రెడ్డి, రాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూనియన్ అధ్యక్షులు రాజయ్య

కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న యజమాన్యం

యూనియన్ అధ్యక్షుడు రాజయ్య

పటాన్‌చెరు, ఆగస్టు 4,ప్రభాతవార్త : పటాన్‌చెరు మండలం ఐడిఏ పాశమైలారంలోని సువెన్ ఫార్మా పరిశ్రమ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే.రాజయ్య మాట్లాడుతూ... సువెన్ ఫార్మా యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్నదని తీవ్రంగా ఆరోపించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే హైదరాబాద్‌లోనీ హెడ్ ఆఫీస్‌ను ముట్టడిస్తామన్నారు. కార్మికులను ఉత్పత్తిలో నేరుగా పని చేయించుకోవడం తప్పని అన్నారు. వాళ్ళందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మంచినీళ్లు, బాత్ రూములు, ఫ్రీ బస్సు సౌకర్యం ఏమి జరగలేదని తెలిపారు. ప్రతి కార్మికునీ దగ్గర ట్రాన్స్పోర్ట్ కోసం 600 రూపాయలు కోత పెడుతున్నారని, ఇది అన్యాయమని అన్నారు. కార్మిక చట్టాలను ఏమాత్రం లెక్కచేయకుండా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం, పరిశ్రమ యూనియన్ నాయకులు వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాస్, అన్నజీ, ప్రభు, రాజు, మల్లేష్, బాలమని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటాం

-హరితసేన మహిళా అధ్యక్షురాలు మాధురి

గజ్వేల్, ఆగస్టు 4 (ప్రభాతవార్త):

ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటామని, అలాంటి ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హరితసేన మహిళా అధ్యక్షురాలు మాధురి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితసేన జిల్లా అధ్యక్షుడు చెప్యాల రాజేశ్వర్‌రావు, గజ్వేల్ ఇంచార్జ్ రాచకొండ మహేష్‌ల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి తమ అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టాలని కోరారు. కళాశాలలో తమ తమ గుర్తుగా ఒక మొక్కను నాటాలని తెలిపారు. అంతకు ముందు విద్యార్థినిలతో కలిసి పలువురికి రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హరితసేన కో-ఆర్డినేటర్ గర్నెపల్లి సతీష్, అనిల్ మొగిలి, నవీన్‌గౌడ్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న దృశ్యం

ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మీ ఇంటి కోసం మా పోరాటం : మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, ఆగస్ట్ 4 ప్రభాతవార్త : నారాయణఖేడ్ భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ గారికి అర్హులైన గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సబ్ కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి వినతి పత్రం అందించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లాటరీ సిస్టం ద్వారా అర్హులైన నిరుపేదలకు వాటిని కేటాయించామని వారికి వెంటనే వాటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారి కోసం బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి పోరాటానికైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి : ఎమ్మెల్సీ

ములుగు, ఆగస్టు 4 (ప్రభాతవార్త): ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సూచించారు. ములుగు మండలం మామిడ్యాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాల్లో సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ నాగోజీ సత్తయ్యచారి కంకణద్దులై సతీసమేత గోవిందమాంబ వీరబ్రహ్మేంద్ర స్వామి, పంచముఖ హనుమాన్, నాగదేవత, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నవగ్రహాల విగ్రహాలను మూడు రోజుల పాటు వేద పండితులచే యజ్ఞ హోమాలు నిర్వహించి ఘనంగా ప్రతిష్ఠించారు. విగ్రహాల ప్రతిష్ట అనంతరం స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా జరిపించారు. శ్రావణ మాసం సందర్భంగా మహిళామణులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొడిత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల నాగరాణి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషా, మాజీ జెడ్పిటిసి నర్సంపల్లి జయమ్మ అర్జున్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, వంటిమామిడి ఏఎంసి మాజీ ఉపాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎడ్ల పోచయ్య, శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణుజగతి, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కొమ్ము నవీన్‌కుమార్, నాయకులు కరాటే కరుణాకర్, భక్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

తక్కువ మాట్లాడతా... ఎక్కువ పనులు చేస్తా...

మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

రామాయంపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త

తక్కువ మాట్లాడి ఎక్కువ పనులు చేసే విధంగా పనిచేస్తామని, రెండు రాష్ట్రాలలో తన సొంత డబ్బులతో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. సోమవారం నాడు రామయంపేట శివారులో ఏసుగారి రాజేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్టోన్ క్రషర్ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు, ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయనను స్టోన్ క్రషర్ యాజమాన్యం ఘన స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు, కోమటిపల్లి తండాకు సంబంధించిన బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తిచేసి ఇబ్బందులు లేకుండా చూడాలని తండావాసులు మైనంపల్లి హనుమంతరావును కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది మాటలలో కాకుండా చేతులలో చేసి చూపిస్తామని, మైనంపల్లి హనుమంతరావు కుటుంబం అంటే మాటలతో కాకుండా చేతులలో చేసి చూపిస్తామని, ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులే కాకుండా తమ సొంత డబ్బులు ఖర్చు చేస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు, రెండు రాష్ట్రాలలో సైతం మైనంపల్లి సేవలు కొనసాగుతున్నాయని గత 20,30 సంవత్సరాల నుండి తన సొంత డబ్బులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, సుందర్ సింగ్, చిలుక గంగాధర్, మాజీ ఎంపీటీసీ నాగులు, చప్పేటముత్యం రెడ్డి, ఎనిశెట్టి అశోక్ గుప్తా, మహేందర్ రెడ్డి, సానా సత్యనారాయణ, రాజు రెడ్డి, గోపాల్ రెడ్డి, జీవన్, రాజాసింగ్, బాలు, సాగర్, దామోదర్, అశ్విని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

బిఆర్ఎస్ హయాంలోనే సిద్దిపేట అభివృద్ధి

మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెర్గు మంజుల

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 4,ప్రభాతవార్త : సిద్దిపేట అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కడవెర్గు మంజుల, వైస్ చైర్మన్ కనకరాజు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వారు మాట్లాడుతూ, మాజీ సిఎం, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సహకారంతోనే సిద్దిపేట ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిఫాంతో గెలిచిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి చేరి బిఆర్ఎస్‌పై విషం కక్కుతున్నారని మండిపడ్డారు. మున్సిపాలిటీలో అవినీతి జరిగిందని కొంత మంది కౌన్సిలర్లు ఆరోపణలు చేయడం సరికాదని పూర్తిగా అవస్తావమని ఖండించారు. ఆధారాలు ఉంటే వెంటనే అందించాలన్నారు. అవినీతి జరిగినట్లు నిజమైతే పాలకవర్గం సైతం సహకరిస్తుందన్నారు. మున్సిపాలిటీ పేరు ప్రతిష్టలకు ఎవరూ భంగం కలిగించన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు సేవ చేయడానికి పాలకవర్గం ఎప్పుడు ముందుటుందన్నారు. పట్టణ కౌన్సిలర్లు ఇష్టానుసారంగా మాట్లాడడం మానుకోవాలన్నారు.

కొత్త చెరువు ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోండి!

జోగిపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త: చెరువులోకి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్న రైతులపై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం జోగిపేట కొత్త చెరువు ఆయకట్టు రైతులు అందోలు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సింగూరు కాలువల నుంచి చెరువలోకి పైపులైన్ల ద్వారా నీళ్లు వస్తాయని వారు తెలిపారు. అయితే ఈ నీళ్లు మాసానిపల్లి గ్రామం మీదుగా వస్తాయని, మాసానిపల్లి చెరువులోకి కూడా వేరే లైను ద్వారా నీళ్లు వస్తాయని వారు తెలిపారు. అయితే జోగిపేట కొత్త చెరువులోకి వచ్చే పైపులైనును మాసానిపల్లికి చెందిన కొందరు రైతులు ధ్వంసం చేశారని, అలాగే ఈ విషయమై మాసానిపల్లి గ్రామ రైతులను ప్రశ్నిస్తే తమపై దాడికి కూడా ప్రయత్నించారని, ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకొని జోగిపేట కొత్త చెరువు ఆయకట్టు రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

పోతిరెడ్డిపల్లిలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై వివరణ

రైతులకు పలు అంశాలను వివరిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

జోగిపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సంగుపేట రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక కార్యక్రమం సోమవారం జరిగింది. విద్యార్థులు గ్రామంలో ఉన్న సమ్యలు పటాల ఆధారంగా రైతులకు వివరించారు. గ్రామంలో ఏపంట ఎంత విస్తీర్ణంలో విత్తడం జరిగింది, రైతులకు గ్రామంలో ఉన్న వనరుల గురించి, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలను వివరించారు. ఇందులో పంచాయితీ కార్యదర్శి శ్రావణి, యంగ్ ప్రొఫెషనల్ శ్రీకాంత్, ఆకాశ్, వ్యవసాయ విద్యార్థులు కే.గోవర్ధన్, జితేష్ కుమార్, ఆకాశ్‌సాహ, పవన్, సాత్విక్‌పాండా, గ్రామ రైతులు రాజేశ్, సాయిలు, మాధవరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్‌గౌడ్

గుడెంగడ్డలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

నర్సాపూర్ రూరల్, ఆగస్టు 4,ప్రభాతవార్త: బిజెపితోనే అభివృద్ధి సాధ్యం అని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం నర్సాపూర్ మండల్ గుడెంగడ్డ గ్రామంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు తో కలిసి డోర్ స్టిక్కర్స్ మరియు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం మండల అధ్యక్షుడు నీలి నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ హాజరై ఇంటింటికి డోర్ స్టిక్కర్స్, కర పత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ గారు రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ గారు రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్,అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ,నర్సాపూర్ కౌన్సిలర్స్ సంఘసాని సురేష్, గోడ రాజేందర్ గారు జిల్లా నాయకులు నారాయణ రెడ్డి, గుండం శంకర్, బాలరాజు, జిల్లా నాయకురాలు మల్లిక, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు, రామ్‌రెడ్డి గారు మండల నాయకులు ఆంజనేయులు గౌడ్, కుమార్, శ్యామ్, నర్సింలు, మోనిక,శ్రీను, భాస్కర్, బాలరాజు, సంజీవరెడ్డి, మహేందర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

సదాశివపేట, ఆగస్టు 4(ప్రభాతవార్త): సిఐటియూ జిల్లా ఐదవ మహాసభలు సదాశివపేటలో సెప్టెంబర్ 20 21 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభల జయప్రదం కోసం నేడు సదాశివపేట పట్టణం బంగారు మైసమ్మ గుడి ఫంక్షన్ హాల్‌లో ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు హాజరవుతున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా జు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ప్రాంతంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు పరిశ్రమలలో యూనియన్లు పెట్టి కార్మికుల సౌకర్యాల కోసం మెరుదైన వేతన ఒప్పందాలు సాధిస్తూ జిల్లాలోనే కార్మిక పక్షపాతిగా ద్రిగిగీ సంఘం పనిచేస్తుంది అన్నారు. ఈ సంఘం జిల్లా మహాసభలు సదాశివపేటలో నిర్వహ

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మల్లారెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

చౌటకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం జోగిపేట ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్ భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుండన్నోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి పావని, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, నాయకులు వర్కల్ రమేష్, గొల్ల మహేష్, చంటి రమేష్, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

మైకోడ్‌లో...

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి

మనూర్, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని మైకోడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ నేత పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి భూమి పూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన హామీ మేరకు నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసిందని, ఇళ్ల నిర్మాణాలు పూర్తయితే అదనంగా మరో 1000 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైకోడ్ కాంగ్రెస్ నాయకులు శివాజీరావు, రాజ్‌కుమార్, శేరి సంగన్న, బాబన్న,సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన



పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే,కార్పోరేటర్

రామచంద్రాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త: నూతన ఆలయాల నిర్మిణానికి, పురాతన ఆలయాల జీవనోద్ధారణకు సహకారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించి శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని బోనాలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి,రామంద్రాపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లను శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములుగౌడ్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

థీమ్‌పార్క్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ కాలనీలోని సొసైటీ కార్యాలయంలో ఉన్న థీమ్ పార్క్‌లో హెచ్ఎండిఎ ద్వారా నిర్మిస్తున్న అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ పార్క్‌లో కొనసాగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని బాధ్యులను ఆదేశించారు. నూతనంగా వేసిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్‌తో రోడ్డు పూర్తిగా అస్థవ్యస్థంగా మారిందని, సిసి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ దివ్వకు సూచించారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని జలమండలి మేనేజర్ లోకేష్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమృత్ ఆసగర్, నరేంద్రబాబు, ప్రభాకర్‌రెడ్డి, మునీందర్, శ్రీధర్, అంజద్ ఖాన్, ఉమా శంకర్‌రెడ్డి, ఎన్ఎస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన కాంగ్రెస్ నేతలు

చౌటకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందినవారికి సోమవారం కాంగ్రెస్ నాయకులు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు మాసగోని మల్లేశం, బి.రవి, ఎన్ఎస్ యుఐ మండల ఉపాధ్యక్షులు అభిలాష్, నాయకులు మల్లేశం పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి : తహసీల్దార్

చౌటకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అనుదీప్ సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ధరశాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

చెరువు, కుంటలు, ప్రభుత్వ భూములపై రియల్టర్ల నజర్!

చెరువు భూమిని చదును చేసి.. ఆక్రమించే ప్రయత్నం ...అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని జాతీయ రదారిపై బైటాయించిన గ్రామస్థులు ...

హుస్నాబాద్ రూరల్ (కోహెడ), ఆగస్టు 4, ప్రభాతవార్త

నియోజకవర్గంలో ప్రభుత్వ భూములపై కన్నేసిన రియల్టర్లు ఆ భూములను ఆక్రమించుకుంటూ దందాను యధేచ్ఛగా సాగిస్తున్నారు. ఖాళీజాగా ఎక్కడ కనిపిస్తే అక్కడ వాలిపోయి వెంచర్లువేసి సామాన్యులకు అంటగడుతూ ప్రభుత్వానికి కోట్ల ఆస్తులను కొల్లగొడుతున్నారు. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే తప్ప అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది రియల్టర్లు ఆక్రమించుకున్న విషయం వెలుగులోకి వచ్చి పది రోజులు తిరగకుండానే ఇలాంటి సంఘటనే మరొకటి వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... కోహెడ మండలం సముద్రాల గ్రామంలో గల గౌండ్లవాని కుంట అనే చెరువు కుంట భూమిని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు, స్థానిక నాయకుల అండతో ఆక్రమించే ప్రయత్నాలు చేయగా ఈ విషయంలో ఆరు నెలల క్రితమే అప్పటి తహసీల్దార్‌కు రైతులు ఫిర్యాదు చేశారని అయితే విచారణకు వచ్చిన అధికారులు భూమి ఆక్రమణకు గురైన చెరువు కట్టను అక్రమార్కులు ధ్వంసం చేశారని, ఈ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పి వెళ్లి ఆరు నెలల గడిచినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోగా ఇటీవల గ్రామానికి చెందిన అఖిల పక్ష నాయకులు కోహెడ తహసీల్దార్ సమీర్ అహ్మద్‌ఖాన్‌కు ఫిర్యాదు చేయగా సోమవారం తహసీల్ధార్‌తో పాటు ఇరిగేషన్ అధికారులు విచారణ నిమిత్తం గ్రామానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు చెరువు వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు ఆక్రమణకు గురవుతున్న కుంట భూమిని పరిశీలించారు. అధికారులకు గ్రామస్థులు చెరువు కుంటకు సంబంధించిన భూమి సర్వే నంబర్ 849లో ఉండగా ఆ కట్టకు గతంలో హరిత హారం కార్యక్రమంలో భాగంగా 240 తాటి, ఈత చెట్లను నాటారని, నాటిని మొక్కలతోపాటు చెరువు కట్టను అక్రమార్కులు రాత్రికి రాత్రే తొలగించినట్లు వివరించారు. అయితే వారిపై చర్యలు తీసుకుంటామని వెళ్లిపోయే ప్రయత్నం చేసిన ఇరిగేషన్ అధికారుల తీరును నిరసిస్తూ గ్రామస్థులు జాతీయ రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో దాదాపు 33 చెరువులు ఉండగా అందులో సగం చెరువులను ప్రైవేట్ వ్యక్తులు పూర్తిగా ఆక్రమించుకుంటున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలోని అన్ని చెరువులతో పాటు ప్రభుత్వ భూములను గుర్తించి అక్రమార్కుల పాలవకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. అక్రమార్కులు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకుంటామని తహసీల్ధార్ సమీర్ అహ్మద్ ఖాన్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. నిరసన వ్యక్తం చేసినవారిలో అఖిల పక్ష నాయకులు పున్న సత్తయ్య, చింతకింది శంకర్, చింతకింది శ్రీనివాస్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, కొల్ల రాంరెడ్డి, వంగర ముకుందరెడ్డి, సుభాష్‌గౌడ్, వంగర గాల్ రెడ్డి, డిష్ రమేష్, పిల్లి రజిని, అట్ల శ్రీనివాస్, కుమ్మరి వెంకన్న, చంద్రం, సాయి బైరి, ఎల్ల కుమార్, అట్ల మహేష్, రైతులు ఉన్నారు.

జాతీయ రహదారిపై బైటాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

విజేత జట్టుకు ట్రోఫిని అందచేస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో కాంగ్రెస్ నాయకుఉ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ స్టార్ ఫూట్‌బాల్ టోర్నమెంట్ ముగింపును పురష్కరించుకుని ఆదివారం రాత్రికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేత జట్టుకు మాజీ మంత్రి ట్రోఫిని అందచేసి అభినందించారు. టొర్నమెంట్‌లో విజతగా నిలిచిన సదాశివపేట జట్టుకు ప్రథమ, జహీరాబాద్ జట్టుకు ద్వితీయ బహుమతులను అందచేశారు.

19న ఆశా వర్కర్ల యూనియన్ మహాసభలు

-సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు

జహీరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు పేర్కొన్నారు.ఈ నెల 19న ఆశా వర్కర్ల్ యూనియర్(సిఐటియు) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆశా వర్కర్‌లకు సూచించారు. సోమవారం పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో ఆశా వర్కర్‌లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆశా వర్కర్‌లకు 26వేల రూపాయల వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, కార్యదర్శి యశోద, జిల్లా నాయకులు గంగా, నరసమ్మ, జహీరాబాద్ యూనియన్ నాయకులు నందమ్మ, శ్యామల, లక్ష్మి, సంగీత తదతరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలకు భవనాలు నిర్మించాలి

ఎబివిపి నగర కార్యదర్శి చరణ్

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త : హుస్నాబాద్‌లోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించి విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలని కోరుతూ ఎబివిపి హుస్నాబాద్ నగర కార్యదర్శి భీమగోని చరణ్ సంఘం సభ్యులతో కలిసి తహసీల్ధార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ బిసి, ఎస్సి, గిరిజన సంక్షేమ హాస్టల ్‌లకు పక్కా భవనాలు లేక ఏండ్లుగా అద్దె భవనాలలో కొనసాగుతుండగా, బిసి సంక్షేమ (పోస్టుమాట్రిక్) భవనం శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊసి పడుతున్నాయన్నారు. సంక్షేమ హాస్టల్‌ల విషయంలో గడిచిన పదేళ్ళలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు రాహుల్, సంయుక్త కార్యదర్శి అంజి, రాజేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

తహసీల్ధార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఎనగండ్లలో సోలార్ సెంటర్ లైటింగ్ ప్రారంభిస్తున్న దృశ్యం

ఎనగండ్లలో సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు

కొల్చారం, ఆగస్టు 4(ప్రభాతవార్త): మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో "అమ్మోరు" వద్ద మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారి సహకారంతో సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఇంతకుముందు ఉన్న ఎంపీలలాగ కాకుండా రఘునందన్‌రావు చొరవతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయించినందుకు ఎంపీ రఘునందన్ రావు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ఆసుపత్రిలో మహిళను పరామర్శించిన ఎమ్మెల్యే

కొల్చారం, ఆగస్టు 4(ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరే పశుపతిరావు, అరె రవీందర్ రావు మాతృమూర్తి షావుభాయి అనారోగ్యంతో హైదరాబాద్ కొంపల్లి లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి సోమవారం ఆరె శావుబాయిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరే షావుబాయి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మా కుటుంబ సభ్యులందరికీ పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు తునుకులపల్లి సంతోష్ రావు, ఆరే రవీందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మూల్యాంకన పుస్తకాల పంపిణీ...

పాపన్నపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త : విద్యార్థులు మూల్యాంకన పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ సూచించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మంగ నర్సింలు తన కుమార్తె సహస్ర జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు నిర్మాణాత్మక మూల్యాంకన పుస్తకాలను బహూకరించగా, వీటిని హెచ్ఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ తప్పనిసరిగా వీటిని వినియోగించుకోవాలని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు నర్సింలు చేసిన ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాసన చాంపియన్‌షిప్‌లో మంజీరా విద్యార్థుల ప్రతిభ

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 4, ప్రభాతవార్త : స్థానిక మంజీర విద్యాలయం విద్యార్థులు యోగాసన చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. మెదక్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో చేగుంటలో నిర్వహించిన 6వ జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ 2025 లో అత్యుత్తమ ప్రదర్శన చేశారు. సబ్ జూనియర్ విభాగంలో కె. అద్విత ప్రథమ స్థానంలో, ఎం.చరణ్ ఆరవ స్థానంలో నిలిచారు. జూనియర్ విభాగంలో టి.నమ్రత, బి.ధరణి, బి.మృదుల,ఎం.ప్రణీతలు మొదటి నాలుగు స్థానాలు కైవసం చేసుకున్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్. ఎస్. జితేందర్‌రెడ్డి, వాసవీ, హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

పతకాలతో మంజీరా విద్యార్థులు

హైందవ సంస్కృతిని కాపాడాలని భద్రాచలంకు పాదయాత్ర

సదాశివపేట, ఆగస్టు 4(ప్రభాతవార్త): హిందూ ధర్మంపై జరుగుతున్న అసాంఘిక శక్తుల దాడులను నిరసిస్తూ, హైందవ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని, లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సదాశివపేట పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ భద్రాచలం సీతారామచంద్రుల పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు.ఈ పాదయాత్ర సోమవారం సదాశివపేట పట్టణంలోని కృష్ణానగర్ కాలనీలో గల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుంచి వేదబ్రాహ్మణుల ప్రత్యేక పూజలు, ఆశీర్వచనాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొవ్వూరు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు జరుగుతున్నాయన్నారు.సమాజంలో అలజడిని సృష్టించే అసాంఘిక శక్తుల మూలాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. హిందూ దేవాలయాలు వాటి ఆస్తులు, హిందూ మహిళలు, సనాతన ధర్మం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు హిందువులంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు దేశ్‌పాండే, ఓదెల మాణిక్ రావు, సర్వోత్తమ శర్మ, వెంకటరమణ ఆచార్య, కొత్త రమేష్, సగ్గం రాములు, పల్లె నాగేష్‌యాదవ్, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి రాజు, బెస్త రాము, కుమ్మరి రాజు, శ్రీధర్, కంబాలపల్లి ఆంజనేయులు, ఆత్మ కూరు రాజు, విజయ్, మాజీ కౌన్సిలర్ గుండు రవి, ఆదిత్యాకులకర్ణి, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విష్ణు,ద్వారక రవి, తదితరులు పాల్గొన్నారు.

పాద యాత్ర చేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకుడు వేణుమాధవ్, అనుచర గణం

నల్లపోచమ్మ తల్లి ఆలయంలో బోనాల ఉత్సవాలు

రామచంద్రాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త: తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన నల్లపోచమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటానని ఆదర్శ్‌రెడ్డి ఆలయ కమిటి బాధ్యులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌రెడ్డి, ఆబ్జీ, లచ్చిరాం నాయక్, పావని, బిఆర్ఎస్ నాయకులు ఇంద్రరెడ్డి, సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

చౌటకూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోర్పొలు, సరఫ్‌పల్లి, సూల్తాన్‌పూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపాల్ గుగులత్ నరసింహా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహా మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవ దృక్పదాన్ని పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త రజనేష్, అధ్యాపకులు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

జహీరాబాద్, ఆగస్టు 4, ప్రభాతవార్త: పట్టణ శివారులోని శ్రీ ంగమేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లకు ఈ నెల 6వ తేదీవరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సువర్ణలత పేర్కొన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 2025 పాలిసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు.ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్సు పత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ సూచించిన ఫీజును తక్షణమే చెల్లించేలా సిద్ధంగా ఉండాలన్నారు. పూర్తి వివరాలకు ఎం నాగరాజు (9704671919), ఎస్ ప్రవీణ్‌కుమార్ (9440882884)లను సంప్రదించాలన్నారు.

పట్టాదార్ పాస్‌బుక్ ఇప్పించాలని ప్రజావాణిలో వినతి

మునిపల్లి, ఆగస్టు 4(ప్రభాతవార్త): వారసత్వంగా వచ్చిన ఎకరంభూమికి పట్టాపాస్ బుక్‌ఇప్పించాలని మండలంలోని చిన్నచెల్మెడ గ్రామానికి చెందిన చాకలి రాణి, చాకలి సారమ్మ సోమవారం జరిగిన ప్రజావాణిలో విన్నవించారు. చిన్నచెల్మెడ గ్రామానికి చెందిన చాకలి పాపమ్మకు సర్వే నెంబరు 152/7లోగల ఒక ఎకరం భూమి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాపాస్‌బుక్ ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నప్పటికి పట్టాపాస్ నేటికి ఇవ్వడం లేదని వెంటనే తమకు పాస్ బుక్ ఇప్పించాలని రాణి,సారమ్మలు డిప్యూటీ తహిసిల్దారుకు వినతిపత్రం అందజేశారు.

కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా గొల్ల రాములు

కురుమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన రాములు

కొండాపూర్, ఆగస్టు 4(ప్రభాతవార్త): గిర్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల రాములు సోమవారం కురుమ సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గొల్ల రాములును జిల్లా యువత అధ్యక్షుడు శ్రీకాంత్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాములు మాట్లాడుతూ జిల్లా నాయకత్వం, సంఘం పెద్దలు నాపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలను తెలియజేస్తున్నానన్నారు. కురుమసంఘం బలోపేతానికి ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి, యువతను చైతన్యవంతం చేస్తాం అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీహరి. జిల్లా అధ్యక్షులు పుష్ప నగేష్ వున్నారు.

సుంకం చెల్లించని మద్యం పట్టివేత

మునిపల్లి, ఆగస్టు 4(ప్రభాతవార్త):

మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద గోవా నుండి వచ్చే వాహనాలను తనిఖీచేస్తుండగా వివిధ బ్రాండ్‌లకు సంబంధించిన 14.850 లీటర్స్ సుంకం చెల్లించని మద్యాన్ని స్వాధీనపరుచున్నామని సిఐ శంకర్ తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం సంగారెడ్డి ఎక్సైజ్‌స్టేషన్ తరలిచామని చెప్పారు. ఈ దాడిలో డీటీఎఫ్ సీఐ శంకర్, వీణరెడ్డి, నజీర్ పాషా, ఎస్సై అనుదీప్, హనమంతు, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి మహా సంపర్క్ అభియాన్ ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

వట్‌పల్లి, ఆగస్టు 4(ప్రభాతవార్త): వట్‌పల్లిలో బిజెపి మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వడ్ల నాగేశ్వర్, యాదయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్‌గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్, నాయకులు అనిల్‌కుమార్, వినయ్ కుమార్, శివమూర్తి, నాగరాజు, నర్సింలు పాల్గొన్నారు.

ప్రాజెక్టు మేనేజర్‌గా సోమశివలక్ష్మి బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న సోమశివలక్ష్మి

కంది, ఆగస్టు 4, ప్రభాతవార్త: మండల డిఆర్‌డిఎ సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌గా సోమశివలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమశివలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా గ్రూపుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు. మహిళలు గ్రూపులుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేస